# ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.

**పత్రికా ప్రకటన.** **తేదీ.03.09.2025.**

**మైనర్ బాలికతో అసభ్యంగా ప్రవర్తించిన కేసులో నిందితుడికి 03 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష మరియు రూ. 10 వేల రూపాయలు జరిమానా విధించిన పోక్సో కోర్ట్ జడ్జ్ శ్రీమతి వి.భవాని గారు.**

అజిత్ సింగ్ నగర్ పోలీసు స్టేషన్ పరిదిలో ఫిర్యాది తన కుటుంబంతో కలిసి జీవిస్తున్నట్లు, ఫిర్యాదికి ఇద్దరు పిల్లలు ఉన్నట్లు, పెద్ద పాపకు పెళ్ళి అయ్యినట్లు, రెండవ పాప (16 సం) మదర్సా పాఠశాల కు వెళుతున్నట్లు, ఈ క్రమంలో అజిత్ సింగ్ నగర్ ఏరియాకు చెందిన ఫిరోజ్ అనే వ్యక్తి సదరు బాలికను ప్రతిరోజూ వెంబడిస్తూ ఏడిపిస్తున్నట్లు, ఈ విషయం సదరు ఫిరోజ్ వాళ్ళ తల్లిదండ్రులకు చెప్పగా మరొకసారి జరుగకుండా చూసుకుంటానని చెప్పినట్లు, ది.**03.02.2020** తేదిన సదరు బాలిక మదర్సకు వెళుతున్న సమయంలో ఫిరోజ్ బైక్ పై బలవంతంగా ఎక్కించి తీసుకు వెళ్ళిపోతున్నట్లు చుట్టుపక్కల వారు చూసి చెప్పగా ఫిర్యాది వాళ్ళు వారి వెంటపడి అడ్డగించి బాలికను రక్షించినట్లు, కావున సదరు సంఘటనపై తగిన చర్య తీసుకోవాలని ఇచ్చిన ఫిర్యాదుపై అజిత్ సింగ్ నగర్ పోలీసు వారు క్రైమ్ నెంబర్ **65/ 2020** U/s 363, 354 (D)(i) IPC & sec 12 of POCSO act గా కేసు నమోదు చేసి ధర్యాప్తు ప్రారంభించినారు.

అప్పటి అజిత్ సింగ్ నగర్ ఎస్.ఐ. కె.రమేష్ గారు ధర్యాప్తు చేసి ది **06.02.2020** తేదీన నిందితుడైన అజిత్ సింగ్ నగర్, గంగనమ్మ టెంపుల్ ఏరియాకు చెందిన షేక్ ఫిరోజ్ (19 సం) ను అదుపులోనికి తీసుకుని అరెస్ట్ చేయడం జరిగింది. అనంతరం చార్జ్ షీట్ ఫైల్ చేయడం జరిగింది.

**విచారణ అనంతరం నిందితుడైన అజిత్ సింగ్ నగర్, గంగనమ్మ టెంపుల్ ఏరియాకు చెందిన షేక్ ఫిరోజ్ (24 సం) పై నేరం ఋజువైనందున ది.03.09.2025 వ తేదీన విజయవాడ POCSO Court, జడ్జి శ్రీమతి వి.భవానీ గారు నిందితుడుకి 03 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష మరియు రూ.10 వేల రూపాయలు జరిమాన విధించడం జరిగింది.**

ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరుపున స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ **శ్రీ గడ్డం.రాజేశ్వర రావు గారు**, సి.యమ్.ఎస్. ఇనస్పెక్టర్ శ్రీ జగదీశ్వరరావు గారు అజిత్ సింగ్ నగర్ ఇన్స్పెక్టర్ శ్రీ బి. హెచ్. వెంకటేశ్వర్లు గారు మరియు, సి.ఎమ్.యస్. సిబ్బంది పర్యవేక్షణలో 06 మంది సాక్షులను విచారించడం జరిగింది.

****